AP 4PG 23 09 2025 TUESDAY qxp_Layout 1 23-09-2025 05:42 AM Page 2



## యాడికిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



యాడికి, సెప్టెంబర్ 22(అనంత ప్రభ)
యాడికి యువత ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ను యాడికి మండల కేంద్రంలోని వేములపాడు రోడ్డులోని మార్కెట్ యార్డ్ గ్రౌండ్ లో యాడికి సీఐ ఈరన్న వారి చేతుల మీదుగా టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణ స్వామి, జూటూరు అబ్దుల్ రజాక్ , తిరంపురం నీలకంఠ, నీలూరు విశ్వనాథ్, కడ్డీల నాగేంద్ర, ఇలాహి, జనసేన సునీల్, నీలకంఠరెడ్డి విచ్చేసి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. టోర్నమెంట్ కు సహకారం అందిస్తున్న వారికి నిర్వాహకులు జాన్సన్, కర్ణ, సాయి, కమల్, మధు, ప్రసన్న, కుమార్, ప్రసాద్,సుందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## శ్రీ రాజరాజేశ్వరి దేవి రూపములో శ్రీ పెద్దమ్మతల్లి




యాడికి, సెప్టెంబర్ 22(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం శ్రీ పెద్దమ్మ తల్లికి ఆలయ కమిటీ వారు మరియు భక్తుల సమక్షంలో వేకువ జాముననే సుప్రభాత సేవ, గంగా స్నానం పట్టు వస్త్రాల సమర్పణ పంచామృతాభిషేకము, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి శ్రీ పెద్దమ్మ తల్లిని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకరణలో ఉన్న పెద్దమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శిస్తే సకల శుభాలు, విజయాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## కనకదుర్గమ్మ టెంపుల్ లో ఘనంగా బ్రహ్మోత్సవాలు



అనంతపురము, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
అనంతపురము హౌసింగ్ బోర్డ్ రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ పక్కన కనకదుర్గమ్మ టెంపుల్ లో ఈరోజు 22/09/25నుంచి రేపు నెల 02/10/25 వరకు ఘనంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి ఈ సంవత్సరం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ 11 రోజులు కనుల పండుగగా భక్తులతో ఘనంగా జరుపుకుంటాం.అంతేకాకుండా బంధుమిత్రులు స్నేహితులు తో ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకుంటాం కానీ ఈ సంవత్సరం మాత్రం ప్రతిరోజు 350 నుంచి 400 మంది వరకు తీర్థ ప్రసాదాలు పంచడం జరుగుతాది అందుకని దయచేసి ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు మహా మంగళారతి జరుగుతుంది కాబట్టి అందరికీ మా నందు టైమ్స్ తరపున ఆహ్వానం తెలుపుతున్నాం దయచేసి ప్రతి ఒక్కరూ రావాల్సిందిగా కోరుచున్నాము.

## హిందూపురం లో సేవ్ ఆర్డిటి నిరసన ర్యాలీ కార్యక్రమం



హిందూపురం, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
హిందూపురం ఈరోజు సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో భాగంగా ఈరోజు హిందూపురంలో నిరసన ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరికుమార్ మాట్లాడుతూ.ఆర్ డి టి సేవా సంస్థ పేదల పెన్నిధిగా.పేదల పాలిటి ఆపద్బాంధవ సంస్థగా పేరుపొందిందిని.పేదలకు ఉచితంగా వైద్యము విద్య ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారి యొక్క ఉన్నతికి తోడ్పడినటువంటి సంస్థపై. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం బాధాకరమని కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డిటి సేవలు పునరుద్దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు విద్యార్థి సంఘాలు కుల సంఘాలు పుర ప్రజలు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది
ఆర్.డి.టి.కాపాడుకుందాం.ఇది మన హక్కు.హరికుమార్

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్లు



అనంతపురం, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅనంతపురం కమిషనర్ బాలస్వామి, తాడిపత్రి కమిషనర్ శివరామకృష్ణ, గుత్తి కమిషనర్ జబ్బర్ మియా, రాయదుర్గ %శీ% కమిషనర్ దివాకర్ రెడ్డి, కళ్యాణ దుర్గం కమిషనర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ కే లో తలనొప్పిగా మారిన యూరియా పంచాయతీ

- కమ్మూరు ఆర్ఎస్ కే లో రైతులతో తెలుగు తమ్ముళ్ల రచ్చ
- టోకెన్ రాసేది మేమే యూరియా ఇచ్చేది మేమే
- ప్రభుత్వ సబ్సిడీ యూరియా తెదేపా లీడర్లకేనా
- ఆర్ ఎస్ కే సిబ్బంది ఏమి చేస్తున్నట్లు




కూడేరు, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద సోమవారం రోజున యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతుల కోసం ప్రభుత్వ సబ్సిడీతో యూరియా ని పంపిణీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే యూరియా కోసమని రైతులు రైతు సేవ కేంద్రం వద్దకి వెళ్ళగా అక్కడ స్థానిక టిడిపి కి చెందిన కొందరు పార్టీ పేరు చెప్పుకొంటూ అంతా తామే అన్న రీతిలో వ్యవహరిస్తూ దురుసు ప్రవర్తనతో రైతులు భయభ్రాంతులకు గురి చేయడం చూస్తా ఉంటే ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దాంతో ప్రభుత్వ సబ్సిడీ యూరియా కాస్త టీడీపీ లీడర్లకైనా అన్నట్టుగా వ్యవహారం తయారైంది. రైతు సేవ కేంద్రం వద్ద మాత్రం అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ టోకెన్లు ఇచ్చేది మేమే యూరియా పంపిణీ చేసేది మేమే అంటూ వారికి కావలసిన వాళ్లకు మాత్రం టోకెన్ కు రెండు మూడు యూరియా బస్తాలు రాసుకోవడంతో అది గమనించిన కొందరు రైతులు ప్రశ్నించగా అధికార పార్టీ తమ్ముళ్లు రెచ్చిపోయినట్లు సమాచారం,ఒకరికి ఒక రకంగా మరొకరికి ఇంకో రకంగా యూరియా బస్తాల పరిమాణం పెంచుకొని ఎలా రాసుకుంటారు అంటూ రైతుల ప్రశ్నించారు. దాంతో రెచ్చిపోయిన స్థానిక తెదేపా నాయకులు రైతు సేవ కేంద్రం వద్ద ప్రశ్నించిన రైతులపై రచ్చ రచ్చ చేయడంతో ఒక గంట పాటు రైతు సేవా కేంద్రం తలుపులను మూసి రైతులను క్యూలో నిలబెట్టగా ఆర్ ఎస్ కే వద్ద హల్చల్ చేస్తున్న తెదేపా నాయకుల వ్యవహార శైలిపై రైతుల మండిపడ్డారు. ఇంత జరుగుతా ఉన్నా రైతు సేవా కేంద్రం సిబ్బంది మాత్రం తెదేపా నాయకుల దాటికి భయపడి మౌనంగా ఉండి పోవడంతో రైతులు ఒకరికి ఒకరు ఒక పది నిమిషాల పాటు రైతుల మధ్య యూరియా వ్యవహారం దూషణలపర్వంతో కొనసాగింది.కాగా కొందరు రైతులు చేసేది ఏమి లేక వెనుతిరిగి వెళ్ళిపోయినట్లు విశ్వసనీయ సమాచారం, అయితే ఇంత జరుగుతా ఉన్నా యూరియా పంచాయతీ తేల్చాల్సిన ఏవో మాత్రం రైతు సేవా కేంద్రం వద్ద లేకపోవడం గమనార్హం, దాంతో రైతు సేవ కేంద్రం వద్ద అధికార పార్టీ వ్యవహారం కాస్త తారాస్థాయికి చేరింది

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం రోజున మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల ను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తెదేపా నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై కేకును కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు వేడుకకు హాజరైన కార్యకర్తలు, నాయకులు,పార్టీ అభిమానులకు, పార్టీ కార్యాలయం నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, దివ్యాంగుల రాష్ట్ర చైర్ పర్సన్ గడిపూటి నారాయణస్వామి, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, వాల్మీకి సాధికార మండల కమిటీ సభ్యులు కందుల ఓబుల పతి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, వడ్డే సరళ, జై శీలా, సుజాత, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, మాజీ మండల కన్వీనర్ పిల్లల వేణుగోపాల్, సూరి, ఆదెప్ప, అంకే ఆనంద్, రవీంద్రారెడ్డి, అక్కులన్న, బోయ ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రామదాసు, ఉమాపతి, మజ్జిగ అశోక్, కుళ్లాయప్ప, మూడిండ్ల వెంకటేష్, ఓబులేసు, ఓ సూరప్ప గుజ్జుల రవి, కొండన్న, చాకలి హరి, ధనుంజయ, చిరంజీవి, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి




యాడికి, సెప్టెంబర్ 22(అనంత ప్రభ)
దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి, కోన రోడ్డు నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి మాతను మరియు కొండపైన వెలసిన శ్రీ విజయాంబికా పార్వతి దేవి అమ్మవారిని ఆలయ కమిటీ మరియు భక్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. సనాతన ధర్మ సంప్రదాయంలో భక్తుల జీవితంలో ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం యొక్క లక్ష్యము. బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించడం వలన విద్యాబుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని, జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని, కుటుంబంలో శాంతి నెలకొంటుందని, ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## ఆర్డిటీ పరిరక్షణ కమిటీ ఉద్యమ కార్యాచరణకు వైసీపీ మద్దతు




అనంతపురం, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం ప్రెస్ క్లబ్ లో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు వైసిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఇప్పటికే ఆర్డిటి పరిరక్షణ పోరాట కార్యక్రమాలను సొంతంగా నిర్వహించడంతో పాటు,అఖిలపక్ష కమిటీ పోరాటాలకు సంఘీభావం తెలియజేసిందని,ఈరోజు వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు.

గత 56 ఏళ్లుగా అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్ డి టి కి విదేశాల నుంచి వచ్చే విరాళాలను నిలిపివేయడం సరైనది కాదని,దీని వల్ల ఇటు ఆంధ్రప్రదేశ్,అటు తెలంగాణ రాష్ట్రాల పేదలు,అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారు,మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డిటి అందించే విద్య,వైద్య సేవలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నదని,ప్రస్తుతం అవి మూతపడితాయి,వేల మంది ఉద్యోగులు బజారున పడతారు.

ఇప్పటికే విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ లు, మహిళలకు ఇస్తున్న స్వయం ఉపాధి రుణాలు,పేదలకు ఇస్తున్న వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం పూర్తిగా నిలిచిపోయాయి.

సత్య సాయి జిల్లాలో బత్తలపల్లి,అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం,కనేకల్ లో సుమారు 600 పడకలతో ఆసుపత్రులు నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా, మధ్యతరగతికి నామమాత్రపు ఫీజులతో ఖరీదైన శస్త్ర చికిత్సలు చేస్తున్నారు, అవికూడా మూతపడతాయి. బత్తలపల్లిలో శిక్షణ పొందుతున్న 50 మంది పీజీ వైద్య విద్యార్థులు,150 మంది నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరం. జీతాలు ఇవ్వలేక ఇప్పటికే 50 శాతం మంది ఉద్యోగులను తొలగించారు.

ఇంతటి ప్రాధాన్యతను కలిగిన ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం రాజకీయ పార్టీల ప్రథమ కర్తవ్యంగా భావించి ఉద్యమ కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొంటామని, అయితే అతి ముఖ్యమైన దసరా పండుగ ఉన్న కారణంగా ఉద్యమ కార్యాచరణలో కొన్ని మార్పులు చేసుకోవాలని, ఈనెల 29వ తేదీ కేంద్ర కార్యాలయాల ముట్టడి, పండుగ తరువాత జాతీయ రహదారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని ఆర్డిటి పరిరక్షణ కమిటీకి సూచించింది.


ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి,కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు

## విద్యార్థులకు త్రాగు నీరు అందించాలని కలెక్టర్ కు వినతి



అనంతపురం, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు రక్షిత మంచినీరు కరువైందని కలెక్టర్ కు వినిత పత్రంను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు అందసేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మనబడి నాడు నేడు పథకం కింద ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని రిపేర్ కూడా చేయించలేని స్థితిలో ఉన్నదన్నారు. మరుట్ల రెండవ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు త్రాగునీటిలో పురుగులు వస్తున్నాయని అదేవిధంగా పిల్లలకు మధ్యాహ్న భోజనం లో కూడా అదే నీళ్ళని ఉపయోగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు వెంకట్, నగర అధ్యక్షుడు కైలాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థి నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీడీ సేవలు పునరుద్ధరించాలి అంటే ఎఫ్ సి ఆర్ ఏ నిధులను వెంటనే రెన్యువల్ చేయాలి



శింగనమల, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కరువు జిల్లా ఈ జిల్లాకు ఆర్డిటి సంస్థ వచ్చి పేద ప్రజల అభ్యున్నత కోసం పాటుపడింది గాక్ర ద్వాక్రా మహిళలకు చేయూతనిచ్చింది విద్యా వ్యవస్థని బలోపేతం చేసింది రైతుకు డ్రిప్పులు ఫారం పండు చెక్ డ్యాములు రైతుకు చిన్ని చెట్లు ట్రిప్పులు డ్రిప్పులు పేద ప్రజల కు చదువు చెప్పించి దివ్యాంగులకు చదువు చెప్పించి పేదల పాలిట పెన్నిధి అయిన విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటి సంస్థను స్థాపించేయడం జరిగింది తక్షణమున ఆర్టీడీ సేవలు పునరుద్ధరించాలి అంటే ఎఫ్ సి ఆర్ ఏ నిధులను వెంటనే రెన్యువల్ చేయాలి అన్ని సంఘాల్ని కలుపుకొని బలమైన ఉద్యమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించడమైనది రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏర్పడి ఆర్డిటి సంస్థను 20 చేయడానికి పాటుపడాలి ప్రభుత్వానికి తెలపలమైనది అఖిల భారత రైతు కూలీ సంఘం సింగనమల మండలం కమిటీ: తరిమెల రామాంజినేయులు.రవి.సూరి.శ్రీరాములు.లక్ష్మి రంగయ్య. దుబ్బన్న. స్వరణాగప్ప.రాజశేఖర.మొబ్బు శ్రీనివాసులు.నాగముని

## కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన లందరికీ సన్మాన కార్యక్రమం



శింగనమల, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
సింగనమల మండలంలో చిన్న జలాలపురంలో గ్రామంలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన లందరికీ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది మరి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కౌలుట్లయ్య .పట్నం నగేష్.జె వెంకటరమణ.బాల సత్యమూర్తి. ఎమ్మార్పీఎస్ ఓబులేసు.బండి వినోద్ కుమార్ అందరూ కలిసి వీరికి సన్మానం చేయడం జరిగింది

## ఋషింగమయ్య స్వామి కొండపై గీతా పారాయణం



శింగనమల, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
శింగనమల సమీపంలోని పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి కొండపై ఓకరోజు గీతా పారాయణం నిర్వహించినట్లు స్వామివారి భక్తాదులు తెలియజేశారు.ఈ సందర్భంగా స్వామి వారి భక్తాదులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడి రైతన్నల కష్టాలు తీరాలని కోరుతూ శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి ఎదుట గీతా పారాయణం నిర్వహించినట్లు తెలియజేశారు.అనంతరం శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు.శ్రీ అక్కమ్మ గార్ల బావి వద్ద వెలసిన శ్రీ అక్కమ్మ గార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలియజేశారు.కొండపైన వెలసిన ఆ పరమేశ్వరుడికి,ఆంజనేయ స్వాములకు,శ్రీకృష్ణ పరమాత్ముడికి పూజలు నిర్వహించి గీతా పారాయణ కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు.పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేక అన్నదాన కార్యక్సమం నిర్వహించారు.

## కరెంట్ 3 ఫేస్ తగిలి రైతు మృతి



ఆదోని, సెప్టెంబర్ 22 (అనంత ప్రభ)
హొళగుంద మండలం లింగంపల్లి గ్రామం మాల మారన్న 50 సొంత ట్రాక్టర్ తో పత్తి బస్తాలు వేసుకొని ఇంటికి వచ్చిన మాల మారన్న ట్రాక్టర్ పైకి ఎక్కి పత్తి బస్తాలు దించుతున్న సమయంలో పైన కరెంట్ 3 ఫేస్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు కుటుంబ సభ్యులు ఈడిగ ఈరన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని అధికారులు తెలిపారు

